పద్మ పురస్కార గ్రహీతలకు నామా శుభాకాంక్షలు

మంద కృష్ణకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న మాజీ ఎంపీ నామా

రఘునాథపాలెం, జనవరి 26: పద్మ పరస్కారాలకు ఎంపికైన వారికి మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగు చలనచిత్ర రంగంలో తనదైన ముద్రవేసిన సినీనటుడు, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ద్వారా లక్షలాది మంది పేదలకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకి, వైద్య రంగంలో విశేష సేవలు అందిస్తున్న ఏఐజీ హాస్పిటల్ వ్యవస్థాపకుడు డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డికి పద్మవిభూషణ్‌తోపాటు దళితాభ్యుదయం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న నేత ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ పురస్కారం లభించడం పట్ల నామా హర్షం చేశారు.

జాతీయ పోటీలకు రేవతి

ముదిగొండ, జనవరి 26: మండలంలోని బాణాపురానికి చెందిన బెందు రేవతి జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైంది. బాణాపురం హైస్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న రేవతి త్వరలో హర్యానాలో జరుగనున్న అండర్-17 జాతీయ క్రికెట్ పోటీలకు రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించేందుకు ఎంపిక చేశారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **వైరా బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపినస్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **బానోత్ వెంకటేశ్వరరావు** S/o: **రంజా**, వయస్సు: 32సం॥లు, నివాసం: ఇంటి నెం. 4-352/F, అంజనాపురం గ్రామం, కొణిజర్ల మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియ జేయగలరు.తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్షయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: ఖమ్మం రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్ వైరా సబ్ రిజిస్ట్రార్ వారి అధికార పరిధిలోని ఖమ్మం జిల్లా పరిషత్ వైరా మండల పరిషత్, వైరా మున్సిపాలిటీలో చేరిన సోమవరం గ్రామ రెవిన్యూకు చెందిన ఇందిరమ్మ కాలనీలో గల నివేశన స్థలము విస్తీర్ణము : 120.75 చ॥గ॥ ఇందుకు సరియగు 100.95 చ॥మీ॥ అందు గల ఇంటి నెం. 5-1-50/A/2, **డాక్యుమెంట్ : 3587/2023**, గా గల గృహము యొక్క ఆర్సిసి నిర్మాణ వైశాల్యం : 544-00 చ॥అ॥, అట్టి గృహము యొక్క వయస్సు : 10 సం॥లు వార్షిక అద్దె : 36,000/- లు అట్టి గృహ సహిత నివేశన స్థలమునకు హద్దులు, కొలతలు :**తూర్పు:** షేక్ జాన్‌బీ గారి స్థలము, **పడమర:** మున్సిపాలిటీ రోడ్డు, **ఉత్తరము:** గుడ్ల శ్రీను గారి గృహము (5-1/50/A/1), **దక్షిణము :** షేక్ నజీబి గారి స్థలము.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **వైరా బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపినస్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **నీలం జయ**, W/o: ఆంజనేయులు, వయస్సు: 44సం॥లు, నివాసం: ఇంటి నెం. 1-139, తల్లాడ గ్రామం, మరియు మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియ జేయగలరు.తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్షయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: ఖమ్మం రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్ వైరా సబ్ రిజిస్ట్రార్ వారి అధికార పరిధిలోని ఖమ్మం జిల్లా పరిషత్ వైరా మండల పరిషత్, వైరా మున్సిపాలిటీలో చేరిన సోమవరం గ్రామ రెవిన్యూకు చెందిన ఇందిరమ్మ కాలనీలో గల నివేశన స్థలము విస్తీర్ణము : 120.75 చ॥గ॥ ఇందుకు సరియగు 100.95 చ॥మీ॥ అందు గల ఇంటి నెం. 5-1-50/A/2, **డాక్యుమెంట్ : 3587/2023**, గా గల గృహము యొక్క ఆర్సిసి నిర్మాణ వైశాల్యం : 544-00 చ॥అ॥, అట్టి గృహము యొక్క వయస్సు : 10 సం॥లు వార్షిక అద్దె : 36,000/- లు అట్టి గృహ సహిత నివేశన స్థలమునకు హద్దులు, కొలతలు :**తూర్పు:** షేక్ హస్సాన్ సాహెబ్ గారి ఇంటి ప్రహరీ గోడ, **పడమర:** కంద్రాతి నరేష్ గారి స్థలము, **ఉత్తరము:** దుగ్గిరాల కొండయ్య గారి స్థలము, **దక్షిణము :** మున్సిపాలిటీ రోడ్డు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

★ త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.
NT-327012-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మువ్వన్నెల జెండా రెపరెపలు

జెండా ఎగురవేస్తున్న అదనపు కలెక్టర్

ఖమ్మం సిటీ : ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో

పెనుబల్లి : కల్లూరు ఆర్డీవో కార్యాలయంలో..

ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

ఖమ్మం జిల్లావ్యాప్తంగా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా వాడవాడలా జాతీయజెండాను ఎగురవేశారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థలు, పలు సంఘాల ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని ఆకాంక్షించారు. స్వేచ్ఛా, స్వాతంత్ర్యాల వెనుక ఎంతోమంది పోరాటయోధుల త్యాగం దాగి ఉందని, ఆ త్యాగాల వీరులను స్మరించుకుంటూ ప్రతిఒక్కరూ ఉన్నతస్థానంలో నిలువాలని సూచించారు. కలెక్టరేట్‌లో కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ జాతీయజెండాను ఎగురవేశారు. గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. జిల్లా పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ జాతీయజెండాను ఎగురవేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ జెండాను ఎగురవేశారు. ప్రతి ప్రభుత్వ అధికారి ప్రజా సమస్యల పరిష్కారానికి శ్రద్ధతో పని చేయాలని సూచించారు. విద్యాసంస్థల్లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను అలరించాయి.

– నమస్తే నెట్‌వర్క్

రఘునాథపాలెం : 2వ డివిజన్‌లో జెండా ఎగరేస్తున్న కార్పొరేటర్ వెంకటేశ్వర్లు

కొణిజర్ల : జాతీయ ఎగరవేస్తున్న దృశ్యం

ఎర్రుపాలెం : జెండా ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఖమ్మం రూరల్: బీఎల్‌వో జ్యోతికి ప్రశంసాపత్రం ఇస్తున్న తహసీల్దార్

ఖమ్మం లీగల్ : కోర్టు ప్రాంగణంలో..

ఖమ్మం వ్యవసాయం : జెండావందనం వేడుకల్లో వర్తకసంఘం వ్యాపారులు

ఖమ్మం అర్బన్ : విన్‌ఫీల్డ్ స్కూల్‌లో..

ఖమ్మం అర్బన్ : న్యూవిజన్‌లో..

ఖమ్మం అర్బన్ : ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో..

ఖమ్మం అర్బన్ : హార్వెస్ట్ స్కూల్‌లో..

ఖమ్మం అర్బన్ : రెజోనెన్స్‌శ్రీనగర్ స్కూల్‌లో..

ఖమ్మం అర్బన్ : సర్వజ్ఞ స్కూల్‌లో..

ముదిగొండ : జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్

తిరుమలాయపాలెం: తహసీల్దార్ కార్యాలయంలో..

రఘునాథపాలెం : బ్లూమింగ్‌మైండ్స్‌లో..

ఖమ్మం అర్బన్ : త్రివేణి స్కూల్‌లో ..

ఖమ్మం అర్బన్ : నిర్మల్‌హృదయ్ స్కూల్‌లో..

ఖమ్మం అర్బన్ : ఎస్‌బీఐటీ కళాశాలలో..

బోనకల్లు : తహసీల్దార్ కార్యాలయంలో

కారేపల్లి : తహసీల్దార్ కార్యాలయంలో

మధిర : జెండా ఎగురవేస్తున్న లింగాల

సత్తుపల్లిటౌన్ : సండ్ర క్యాంపు కార్యాలయంలో

వైరాటౌన్ : న్యూలిటిల్ ఫ్లవర్ పాఠశాలలో..

వేంసూరు : తహసీల్దార్ కార్యాలయంలో

అర్హులకు పథకాలు అందాలన్నదే లక్ష్యం

డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి కోమటిరెడ్డి

లబ్ధిదారులకు పత్రాలు అందజేస్తున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

మాట్లాడుతున్న మంత్రి కోమటిరెడ్డి

సత్తుపల్లిటౌన్ : కొత్తూరులో లబ్ధిదారులకు పట్టాలు అందిస్తున్న ఎమ్మెల్యే రాగమయి

ఖమ్మం రూరల్: మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

కొణిజర్ల, జనవరి 26: అర్హత ఉన్న ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ఇందిరమ్మ రాజ్యం లక్ష్యం అని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మండలంలోని చిన్నగోపతిలో ఆదివారం కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళు, రైతు ఆత్మీయ భరోసాకు సంబంధించి నియామక పత్రాలు ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, కలెక్టర్ ముజామిల్‌ఖాన్, నాయకులు బొర్రా రాజశేఖర్, వడ్డే నారాయణరావు, సూతకాని జైపాల్, కోసూరి శ్రీనివాసరావు, సౌజన్య పాల్గొన్నారు.

ముదిగొండ, జనవరి 25: నిజమైన అర్హులకు పథకాలు అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మండలంలోని బాణాపురంలో నాలుగు పథకాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ రోజు మంజూరు పత్రాలు ఇస్తామని రేపటి నుంచి సంబంధిత అధికారులు నిర్మాణ ప్రక్రియ మొదలు పెడతారని అన్నారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ఖమ్మం రూరల్, జనవరి 26: మండలంలోని ఆరెంపుల గ్రామంలో నాలుగు సంక్షేమ పథకాల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ ఆదివారం అందించారు. మండల స్పెషల్ ఆఫీసర్ జ్యోతి, మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయం ఇన్‌చార్జ్ తుంబూరి దయాకర్‌రెడ్డి, మద్దులపల్లి ఏఎంసీ చైర్మన్ హరినాథబాబు, ఏడీఏ సరిత, ఎంపీడీవో ఎస్.కుమార్, తహసీల్దార్ రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కూసుమంచి, జనవరి 26: మండలంలోని ధర్మాతండాలో మంజూరు పత్రాలను మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీలత అందజేశారు. తహసీల్దార్ కరుణ, ఎంపీడీవ వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

అర్హులైన ప్రతిఒక్కరికీ పథకాలు అందుతాయి

వేంసూరు, జనవరి 26: ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు పథకాలు అర్హులైన ప్రతిఒక్కరికీ విడతల వారీగా అందుతాయని ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. మండలంలోని చిన్నమల్లెల పంచాయతీలో గ్రామసభలో నాలుగు పథకాలపై వివరించి ఎంపికైన లబ్ధిదారులకు అర్హతపత్రాలు అందజేశారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **వైరా బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపినస్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **తేజావత్ సక్రు**, S/o: **గాంధీ**, వయస్సు: 43సం॥లు, వృత్తి: కూలీ, నివాసం: ఇంటి నెం. 5-289, రామనర్సయ్య నగర్ గ్రామం, కొణిజర్ల మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియ జేయగలరు.తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్షయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: ఖమ్మం జిల్లా, ఆళ్ళపాడు రిజిస్ట్రారు మరియు వైరా సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోని, ఖమ్మం జిల్లా, కొణిజర్ల మండలం, తుమ్మలపల్లి రెవిన్యూ, రామనర్సయ్య నగర్ గ్రామ పంచాయితీ పరిధిలోని రామనర్సయ్య నగర్ గ్రామ కంకంనపడు గల ఇంటి నెం. 5-289(Assessment No.289) యొక్క స్థలము విస్తీర్ణము : 123-43 చ॥గ॥ = 103-20 చ॥మీ॥, **డాక్యుమెంట్ : 1844/2024**, అందులో నిర్మించబడిన A.C Sheet Roof House బాయిలర్స్ యుక్తముగా నిర్మాణ వైశాల్యం : 421-00 చ॥అ॥ అందు గల కరెంటు (విద్యుత్) తదితర సమస్త ఫిట్టింగ్స్, ఫిక్చర్స్ యుక్తముగా గల స్థిరాస్తినమ హద్దులు : **తూర్పు:** గ్రామపంచాయితీ రోడ్డు, **పడమర:** డి.రాజ గారి ఇల్లు, **ఉత్తరము:** బి.రామాంజనేయులు గారి ఇల్లు మరియు బి.వెంకన్న గారి ఇల్లు, **దక్షిణము :** నల్లమోకు రామారావు గారి ఇల్లు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **వైరా బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపినస్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **లేళ్ళ సుక్కులు**, S/o: **వెంకటప్పయ్య**, వయస్సు: 53సం॥లు, నివాసం: ఇంటి నెం. 2-91/A, ఏన్కూరు గ్రామం, మరియు మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియ జేయగలరు.తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్షయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: ఖమ్మం రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్ వైరా సబ్ రిజిస్ట్రార్ వారి అధికార పరిధిలోని ఖమ్మం జిల్లా పరిషత్ ఏన్కూరు మండల పరిషత్, ఏన్కూరు గ్రామపంచాయితీలో చేరిన ఏన్కూరు గ్రామ రెవిన్యూ రికార్డునకు చెందిన ఇంటి నెం. 2-91/2, **డాక్యుమెంట్ : 723/2024**, గా గల గృహము శిథిలమైనందున తొలగించగా ఏర్పడిన ఖాళీ నివేశనన స్థలము విస్తీర్ణము : 546.00 చ॥గ॥ ఇందుకు సరియగు 456.51 చ॥మీ॥ల ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు, కొలతలు :**తూర్పు:** గ్రామపంచాయితీ రోడ్డు, **పడమర:** పాన్నబోయిన మురళీ గారి గృహము, **ఉత్తరము:** లేళ్ళ సీతమ్మ గారి గృహము, **దక్షిణము :** లేళ్ళ సత్యనారాయణ గారి గృహము.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

జిల్లా కబడ్డీ సీనియర్ జట్టు ఎంపిక

జిల్లా సీనియర్ కబడ్డీ జట్టు

ఖమ్మం సిటీ, జనవరి 26 : ఖమ్మం జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ పురుషుల కబడ్డీ జట్టును ఎంపిక చేశారు. ఆదివారం పటేల్ స్టేడియంలో నిర్వహించిన పోటీలకు 55 మంది క్రీడాకారులు హాజరయ్యారు. వీరిని ఈ నెల 28 నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకు కల్లూరు ఇండోర్ స్టేడియంలోని శిక్షణ శిబిరానికి పంపిస్తారు. అక్కడ ఎంపికైన వారిని వచ్చేనెల 4 నుంచి 7వ తేదీ నుంచి ఆదిలాబాద్‌లో జరుగే 71వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సీనియర్ కబడ్డీ పోటీలకు జిల్లా తరపున పంపిస్తామని జిల్లా కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తుంబూరు దయాకర్‌రెడ్డి, కార్యదర్శి కటికల క్రిస్టోఫర్‌బాబు తెలిపారు. ఎంపిక పోటీలను పీడీలు వీ సత్యనారాయణ, సీహెచ్ సుధాకర్, కే లాలయ్య, ఎం నాగప్రసాద్, బీ శోభన్ పర్యవేక్షించారు.

జిల్లా కబడ్డీ జట్టు : బీ ఆజాద్, డీ రాజా, బీ రమేష్, ఎస్ యశ్వంత్, కే శివ నాగరాజు, పీ ప్రవీణ్, టీ నవీన్, ఎస్ అజయ్, బీ వినయ్, ఏ అఖిల్, వై నరేష్, కే వినోద్, జీ నాగరాజు, జీ రాజేష్, బీ కౌశిక్, జీ గోపి, బీ శ్రీనివాస్.

రోడ్డు ప్రమాదంలో చిరు వ్యాపారి మృతి

ఖమ్మం రూరల్, జనవరి 26: రోడ్డు ప్రమాదంలో చిరు వ్యాపారి మృతిచెందాడు. రూరల్ పోలీసులు తెలిపిన వివరాలు.. పెద్దతండా పంచాయతీ ఇందిరమ్మ కాలనీకి చెందిన కూరగాయల వ్యాపారి వెంకన్న, ఆదివారం మధ్యాహ్నం బైపాస్ రోడ్డు మీదుగా వరంగల్‌కు బైక్‌పై వెళ్తున్నాడు. ఏదులాపురం క్రాస్ రోడ్డు వద్ద, ఇతడి బైక్‌ను వెనుక నుంచి వచ్చిన అతి వేగంగా, అజాగ్రత్తగా వచ్చిన టిప్పర్ ఢీకొంది. దాని ముందు టైర్ల కింద పడిన వెంకన్న అక్కడికక్కడే మృతిచెందాడు. స్థానికుల సమాచారంతో అక్కడకు పోలీసులు చేరుకున్నారు. మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలలోని మార్చురీకి తరలించారు. మృతుడి కుమారుడు ప్రభుచరణ్ ఫిర్యాదుతో కేసు నమోదైంది.

నాగబత్తిని రవికి సన్మానం

రవిని అభినందిస్తున్న హెపీసీఎల్ సీఆర్ఎం నాఫ్సాద్

ఖమ్మం, జనవరి 26 : శేషాద్రి ఆటో ఫిల్స్ ద్వారా వాహనదారులకు నాణ్యమైన పెట్రోల్, డీజిల్‌ను అందజేస్తున్న యజమాని నాగబత్తిని రవిని హిందుస్థాన్ పెట్రోలియం సీనియర్ రీజనల్ మేనేజర్ నాఫ్సాద్ అభినందించారు. 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ క్రాస్‌రోడ్డులోని శేషాద్రి ఆటో ఫిల్స్ నందు జరిగిన వేడుకల్లో భాగంగా నాగబత్తిని రవిని సన్మానించారు. గత 15ళ్లుగా నాగబత్తిని చేస్తున్న సేవలను కొనియాడారు.

లకారం వాకర్స్ నడక పోటీలు

కాకి భాస్కర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

ఖమ్మం సిటీ, జనవరి 26 : ఖమ్మం లకారం క్లబ్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం నడక పోటీలు నిర్వహించారు. వీటిల్లో నగరంలోని వివిధ పార్కుల్లో నడక సాధన చేస్తున్న దాదాపు 250 మంది పాల్గొన్నారు. 'మంచి ఆరోగ్యం పొందడం కోసం ప్రతిరోజూ నడక' అనే నినాదంతో ప్రజల్లో అవగాహన కల్పించారు. మహిళలు, పురుషులకు వేరు వేరుగా 30 నుంచి 85 సంవత్సరాల కేటగిరీల వారు నడక పోటీలకు హాజరవగా గెలుపొందిన విజేతలకు స్పర్శ న్యూరో ఎమర్జెన్సీ హాస్పిటల్ సౌజన్యంతో బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో లకారం వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పుల్లయ్య, కొత్తా శ్రీనివాసరావు, డీపీసీ రావు, ఖాదర్‌బాబా, డాక్టర్ సామినేని సీతయ్య పాల్గొనగా ముఖ్యఅతిథిగా స్పర్శ అధ్యయన వేదిక వ్యవస్థాపకుడు కాకి భాస్కర్, బోగి వెంకన్న, జ్ఞానేశ్వరి, కార్పొరేటర్ దాదె అమృత, బాలబోయిన సందీప్, బాలాజీ సింగ్, బండారు శ్రీను, ఖలీల్ తదితరులు హాజరై ప్రసంగించారు.

వాలీబాల్ పోటీల విజేత ఖమ్మం

వాలీబాల్ విజేతలతో కమిషనర్ అభిషేక్ అగస్త్య, ఏసీపీ సాంబరాజు

ఖమ్మం, జనవరి 26 : యంగ్‌మెన్ క్రిస్టియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి ఇన్విటేషన్ వాలీబాల్ పోటీల విజేతగా ఖమ్మం వైఎంసీ జట్టు నిలిచింది. నగరంలోని హార్వెస్టు పాఠశాల క్రీడా ప్రాంగణంలో రెండోరోజు ఆదివారం సెమీఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లు జరిగాయి. అనంతరం జరిగిన ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగర కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, విశిష్ట అతిథులుగా ఏసీపీ సాంబరాజు, హార్వెస్టు అధినేత రవిమారుత్ హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గెరా కార్తీక్, కార్పొరేటర్ బీజీ కైమెంట్ పాల్గొన్నారు.

మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం



వాటర్ ప్లాంట్ ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ మొడితోక లత

మధిర జనవరి 26: మధిర మున్సిపాలిటీ ప్రజలకు మినరల్ వాటర్ అందించేందుకు స్థానిక సమీకృత మార్కెట్ పక్కన నిర్మించిన నూతన వాటర్ ప్లాంటును మున్సిపల్ చైర్‌పర్సన్ మెండితోక లత ఆదివారం ప్రారంభించారు. కొంతకాలం క్రితం మున్సిపల్ కార్యాలయం పక్కన ఉన్న మినరల్ వాటర్ ప్లాంట్‌ను అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా తొలగించారు. మున్సిపాలిటీ ప్రజలకు తిరిగి మంచినీటిని అందించాలని భావించిన చైర్‌పర్సన్ లత సమీకృత మార్కెట్ పక్కన నూతన మినరల్ వాటర్ ప్లాంటుకు నిర్మాణం చేపట్టి పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. స్థానిక ప్రజలకు 20 లీటర్ల వాటర్ క్యాన్ రూ. 5 కే అందుబాటులోకి తీసుకురావటం జరిగిందని తెలిపారు.

అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం

అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మధిర (చింతకాని), జనవరి 26: కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి ఆదివారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య మాట్లాడుతూ.. లబ్ధిదారులకు అందరికీ స